# ఈజిప్ట్ లోని రెండు చర్చ్‌లలో బాంబ్ దాడులు

ఏప్రిల్ 10, 2017

ఈజిప్ట్ లో రెండు చర్చ్‌లపై ఏప్రిల్ 9, 2017 న జరిగిన హేయమైన దాడుల తరువాత ట్వీట్ చేసిన ప్రధాన మంత్రి మోది ఈ విధంగా అన్నారు: "ఈజిప్ట్ లోని దాడుల విషయం విని తీవ్రంగా బాధ పడ్డాను. ఈ దాడులను మేము ఖండిస్తున్నాము. నా ఆలోచనలు చనిపోయిన వారి కుటుంబాలతో వున్నాయి మరియు నా ప్రార్ధనలు గాయపడిన వారి కోసం".

తానే సీమాంతర తీవ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భారత్, తీవ్రవాదానికి వ్యతిరేకమైన ఈ అందరి పోరులో ఈజిప్ట్ ప్రభుత్వము మరియు ప్రజలతో కలసి నిలబడుతుంది. ఈజిప్ట్ లో జరిగిన ఈ భయంకర దాడులు తీవ్రవాద బెడదను ఎదుర్కోవటానికి అంతర్జాతీయ సమూహం కలిసికట్టు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మరొకసారి ఎత్తిచూపుతుంది.

చనిపోయిన వారి కుటుంబాలకు మేము మా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాము మరియు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాము.

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 10, 2017